
పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ఆత్మహత్య చేసుకోబోయిన యువకుడిని కాపాడిన పోలీసులు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 01;**తల్లిదండ్రుల వివాదంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న యువకుడిని ఆలమూరు పోలీసు చాకచక్యంగా టెక్నాలజీ సహాయంతో పట్టుకుని కాపాడారు. వివరాల్లోకెళ్తే ఆత్రేయపురం పెద్దపేటకు చెందిన కాలా బత్తుల రవి కిరణ్ గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నాని నిర్ణయించుకుని తన సోదరి చిన్నారికి ఫోన్ చేసి చెప్పాడు. అయితే వెంటనే చిన్నారి పోలీసులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. దీంతో జిల్లా ఎస్పీ ఐటీ కోర్ టీంకు సమాచారం ఇచ్చి ఆ అబ్బాయి రవి కిరణ్ ఫోన్ నెంబరు ద్వారా లొకేషన్ ఎక్కడో తెలుసుకోగలిగారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ పాత బ్రిడ్జి వద్ద ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆలమూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆలమూరు ఎస్సై జి.నరేష్ అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకుని రవి కిరణ్ ను చాకచక్యంగా పట్టుకుని రక్షించారు.అయితే తల్లిదండ్రులు గొడవలు పడుతుండటంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులకు తెలిపారు. ఇలా టెక్నాలజీ సహాయంతో యువకుడిని రక్షించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసు బృందాన్ని పలువురు అభినందించారు.

# అంబటి రాంబాబు ఇంటిపై దాడి టీడీపీ

## హింసాత్మక రాజకీయాలకు నిదర్శనం



మాజీ ఎంపీ చింతా అనురాధ

**అల్లవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 01:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేలా,అధికార అహంకారానికి పరాకాష్ఠగా టీడీపీ శ్రేణులు మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు నివాసంపై దాడికి పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా అనురాధ తీవ్రంగా ఖండించారు.
ఇది కేవలం ఒక నాయకుడిపై జరిగిన దాడి మాత్రమే కాదని ప్రతిపక్షాల గొంతును అణిచివేయాలనే ఉద్దేశంతో చేసిన రాజకీయ దాడి అని ఆమె స్పష్టం చేశారు.రాష్ట్రంలో జరుగుతున్న టీడీపీ శ్రేణుల అరాచకాన్ని, దమనకాండను రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని చింతా అనురాధ కోరారు.అంబటి రాంబాబు ఇంటి వద్దకు వెళ్లి కార్లు,ఆస్తులను ధ్వంసం చేయడం భయభ్రాంతులకు గురిచేయడం, క్షమాపణ చెప్పాలంటూ బెదిరింపులకు దిగడం వంటివన్నీ టీడీపీ నడిపిస్తున్న హింసాత్మక రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యాలు అని చింతా అనురాధ పేర్కొన్నారు.ఇదేనా టీడీపీ చెప్పుకునే ప్రజాస్వామ్యంఇదేనా చంద్రబాబు నాయుడు చెప్పే చట్టపాలన అని ఆమె సూటిగా ప్రశ్నించారు.దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, బాధితుడైన అంబటి రాంబాబు నే అరెస్ట్ చేయడం పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోందని చింతా అనురాధ అన్నారు.అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన టీడీపీ శ్రేణులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇప్పటివరకు ఎంతమందిని అరెస్ట్ చేశారు.లేకపోతే టీడీపీ నాయకులు,కార్యకర్తలకు చట్టం వర్తించదా అని చింతా అనురాధ ప్రశ్నించారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హింసను ఎప్పటికీ ప్రోత్సహించదని, కానీ దాడులు, అరాచకాలు, రాజకీయ ప్రతీకార చర్యలను మాత్రం సహించబోమని చింతా అనురాధ స్పష్టం చేశారు.
భయపెట్టే రాజకీయాలు టీడీపీకి అలవాటు కావచ్చు కానీ ప్రజల పక్షాన పోరాడే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు అని ఆమె హెచ్చరించారు.

# గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కావాలి





- జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట నరసింహం
- సంస్థాగత నిర్మాణం కోసం ముఖ్య నాయకులు సమావేశం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోట నరసింహం. సూర్యనారాయణ రాజు

**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 1**
గ్రామస్థాయి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు తోట నరసింహం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దానిలో భాగంగా ఆదివారం మండల పరిధి సింగారం పాలెం గ్రామ లో నియోజవర్గ ముఖ్య నాయకుల సమావేశం సంస్థాగత నిర్మాణం కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం పటిష్ట కోసం గ్రామస్థాయి నుండి కృషి చేయవలసిన అవసరం ఉందని అందువలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా ఉండి బలోపేతం కావాలని తోట నరసింహం కోరారు. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. దాన్లో భాగంగా నే జగ్గంపేట నియోజకవర్గం లో ఆయన ఆధ్వర్యంలో కమిటీలు నియమిస్తున్నామన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎనిమిది వేల నుండి పదివేల కమిటీలను నియమించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు చేశారన్నారు. ఆ కమిటీల ద్వారా వారి వారి గృహాలలో ఓట్లు వేయడం తో పాటు ప్రజాదరణ తోడై 100% గెలుపు సాధ్యమవుతుంది అన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ బలోపేతం తో 2029లో గెలుపు కు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుగా వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు తిప్పి కొట్టేందుకు గ్రామస్థాయి నుండి మనమంతా కలిసికట్టుగా ఉండాలని ఒకే జెండా, ఒకే అజెండా అన్నట్లు ఉండాలన్నారు. మరో ముఖ్య అతిధి కాకినాడ పార్లమెంటరీ అబ్జర్వర్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ గత 8 నెలలుగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు నియమించేందుకు అతి నాయకుడు వైద్య జగన్ మోహన్ రెడ్డి ఆ దేశాల్లో ఇవ్వడం జరిగింది అన్నారు. మధ్యలో మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తావని ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న పట్టణాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఉద్యమాలు చేపట్టడం వలన పూర్తిస్థాయిలో కమిటీ వేయడం జరగలేదన్నారు. ఉగాది నాటికి పూర్తిస్థాయిలో కమిటీలు వేయడం కమిటీలో ఎంపికైన వారికి గుర్తింపు కార్డులు అందివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామస్థాయి నుండి కూడా ప్రతి వ్యక్తి డేటాను కలెక్ట్ చేయడం జరగాలని సూచించారు. అలాగే గ్రామ కమిటీలలో ఎవరికైనా అసౌకర్యం కష్టపడి పని చేసే వారికి ఇవ్వని ఎడల తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా కష్టపడి పని చేసే వ్యక్తులకు కమిటీలలో సుమచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గతంలో చేసిన తప్పులు మరలా జరగకుండా గ్రామస్థాయి కమిటీలు ద్వారానే ప్రభుత్వ పథకాలను అమర చేయడం జరుగుతుందని కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు గుర్తింపు లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోతుందని ప్రజలకు ఇచ్చిన మాటలను తప్పిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు. అంతేకాకుండా చేయని తప్పులను చేశారంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో రాక్షస పాలన సాగిస్తున్నారని అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నారు. గెలుపు ఓటమిలో సహజమని అది గమనించి ప్రవర్తించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి నియోజవర్గ అబ్జర్వర్ పార్టీ కొప్పన శివ, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మరియు విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ , గండేపల్లి ఎంపీపీ చరగల దొరబాబు , గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి , జిల్లా ఉపాధ్యక్షులు రామకుర్తి రామచంద్రమూర్తి, రాష్ట్ర ఐటీ విభాగం సెక్రెటరీ మధు కుమార్ , గ్రీవెన్స్ జనరల్ సెక్రెటరీ వీరబాబు, జిల్లా మేధావులు సంఘం అధ్యక్షులు అవసరాల పార్థసారధి గారు నియోజవర్గ లీగల్ సెల్ గుల్ల ఏడుకొండలు , జిల్లా స్పోక్స్ పర్సన్ కరటూరి శ్రీనివాస్ , సీనియర్ నాయకులు దాసరి చిన్న బాబు రాష్ట్ర వాలంటరీ విభాగం సెక్రెటరీ తోటయ్య గారు తోట బాబ్జి తదితర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కట్టమూరులో ఉద్రిక్తత...

# పోలీసులపై రాళ్ళ దాడి

- సిఐ, కానిస్టేబుళ్ళకు గాయాలు
- దేవస్థానం అధికారులపై చర్యలకు గ్రామస్తులు డిమాండ్



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శ్రీ కేశవ పట్టాభిరామ స్వామి వారి దేవస్థానం (జోడుగుళ్ళు)
వద్ద శనివారం అర్ధరాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెద్దాపురం సిఐ పి. విజయ్ శంకర్, కానిస్టేబుళ్ళపై కొందరు యువకులు రాళ్ళతో దాడి చేశారు.
అసలేం జరిగిందంటే....
కట్టమూరు గ్రామంలోని శ్రీ కేశవ పట్టాభిరామ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు గత నెల 28 నుంచి జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆలయ ప్రాంగణంలో దేవస్థానం అధికారులు సాంఘిక నాటకం ఏర్పాటు చేశారు. ఇదిలాఉండగా ప్రజలకు పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి గ్రామాల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పల్లెనిద్ర కార్యక్రమాన్ని అదేరోజు గ్రామంలో నిర్వహించింది. ఇంతలో గ్రామంలోని జోడుగుళ్ళు వద్ద సాంఘిక నాటకం పేరుతో అశ్లీల నృత్య ప్రదర్శనలు జరుగుతున్నాయని సిఐ సమాచారం అందుకున్నారు. పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల పవిత్రత దెబ్బ తినకూడదన్న ఉద్దేశంతో సిఐ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకుని నాటకాన్ని నిలిపివేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన కొందరు యువకులు సిఐ, పోలీస్ సిబ్బందిపై రాళ్ళతో దాడికి పాల్పడడంతో వారు గాయాలపాలయ్యారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసు ఉన్నతాధికారులు దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించే పనిలోపడ్డారు. అలాగే పవిత్రమైన ఉత్సవాల వేళ అశ్లీల ప్రదర్శనలు ప్రోత్సహించి గ్రామ వాతావరణాన్ని దెబ్బతీసిన దేవస్థానం అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# కుండలేశ్వర క్షేత్రంలో త్రిశూల స్నాన, చక్రస్నాన మహోత్సవములు.



**కాట్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 1:**దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ కోనసీమ శైవక్షేత్రం కుండలేశ్వరంలో గత 5 రోజులుగా జరుగుతున్నటువంటి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఈరోజు మాఘ పౌర్ణమి ఆదివారం మహామాఘి పర్వదినం సందర్భంగా ఆలయంలో శేష హోమ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు పూర్తిచేసుకుని వృద్ధ గౌతమి నదీ తీరం నందు త్రిశూల స్నాన మహోత్సవం మరియు క్షేత్రపాలకుడైన వేణుగోపాల స్వామి చక్రస్నాన మహోత్సవములు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సారధ్యంలో శైవాగమ విధానముగా టీటీడీ వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరిపండు శివాచార్య వారి బ్రహ్మత్వం లో అర్చకులు కాళ్ళకూరి కామేశ్వరరావు పర్యవేక్షణలో అలాగే వేణుగోపాల స్వామి వారి చక్రస్నాన మహోత్సవాలు వైఖానస ఆగమ విధానముగా వైభవోపేతముగా నిర్వహించిరి . ఒకేసారి శివకేశవ త్రిశూల చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొనడం జన్మజన్మల అదృష్టం గా భావించి అక్కడికి వచ్చిన గ్రామస్తులు మరియు వందలాది యాత్రికులు ఈ త్రిశూల స్నాన చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొన్నారు.

# అంబటి రాంబాబును అరెస్టు చేయాలి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

గొల్లపాలెం పీఎస్ ఎదుట టీడీపీ నేతల నిరసన





**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 1:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కాజులూరు మండల టీడీపీ నాయకులు ఆదివారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.మండల టీడీపీ నాయకులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్‌బాబు) ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి, అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్టేషన్ ఎస్సై ఎం.మోహన్ కుమార్ కు అందజేశారు. పార్టీ అధినేతపై అసభ్య పదజాలం ఉపయోగించి అవమాన కరంగా మాట్లాడిన ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి మాట్లాడుతూ,ముఖ్యమంత్రిపై అంబటి చేసిన వ్యాఖ్యలపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తిరుపతి లడ్డూ అంశాన్ని డైవర్షన్ రాజకీయంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. ఇకపై కూటమి నేతలపై అవాకులు చవాకులు పేలితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలంటూ కూటమి నాయకులు హితవు పలికారు.ఈ నిరసన కార్య క్రమంలో డాక్టర్‌బాబు,సనపల ధనరాజు, సలాది సాయిబాబు,వనుంవీరబ్రహ్మం, రెడ్డి శేషారావు,సర్పంచ్ కోమలి వెంకటరమణ,అంగర కృష్ణ, అంగర శ్రీను,దడాల నాగార్జున,కోట తాతబ్బాయి,మేడిశెట్టి పెద్ద, కోకా హరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆమరణ నిరాహార దీక్ష జయప్రదం చేయండి

కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్చార్జి మరోతి శివ గణేష్



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 1**: అస్సాగో, ఏలేరు, పుష్కర తాళ్లూరు లిఫ్టు, జగ్గంపేట ప్రభుత్వ హాస్పిటల్ భూమి అపహరణ, జెట్టి గ్రానైట్స్ సమస్యల పరిష్కారం కోసం తలపెట్ట బోయే ఆమరణ నిరాహార దీక్షను జయ ప్రదం చేయాలని జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ కోరారు. ఆదివారం అయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. అస్సాగో కాలుష్య పరిశ్రమను తరలించడం, ఏలేరు కాలుష్యం, అక్రమ మైనింగ్ ఆధునీకరణకు నిధులు మంజూరు, జెట్టి గ్రానైట్స్ భారీ పేలుళ్ల నిలుపుదల చేసి వ్యవసాయ బోరు బావులను కాపాడుట, పుష్కర తాళ్లూరి లిఫ్ట పునరుద్ధరణ, రైతులకు 3 సంవత్సరాలకు నష్టపరిహారం, జగ్గంపేట నూతన ప్రభుత్వ హాస్పిటల్ కోసం మంజూరు చేసిన 8.75 ఎకరముల సీలింగ్ భూమి అపహరణను అడ్డుకోవడం, 100 పడకల హాస్పిటల్ మంజూరు, వైద్యులు మరియు ఫార్మా, శానిటేషన్, నర్సింగ్ స్టాఫ్ మంజూరుకు డిమాండ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గాందేయ శాంతియుత ఆమరణ నిరవధిక నిరాహార దీక్షకు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు సహకరించాలన్నారు. ఆమరణ నిరాహార దీక్ష స్థలం, మొదలు తేదీ, దీక్ష జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల్లో ఏదో ఒక గ్రామంలో మొదలు పెట్టిన తరువాత తెలియజేస్తానని మరోతి శివ గణేష్ పేర్కొన్నారు.

# సంధిపూడి యువత దాతృత్వం.



సర్పంచ్ భవాని వెంకటేశ్వర్లు.

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 01;**మండలంలోని సంధిపూడికి చెందిన కొంతమంది యువకులు హెల్పింగ్ హాండ్స్ పేరున ప్రతీ నెల ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా యువత దాతృత్వాన్ని కొనియాడుతూ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి నెల ఈ యువత తన కష్టపడిన దాని నుంచి 3,400 రూపాయలు సమకూర్చుకొని నిత్యవసర సామాగ్రిని కొనుగోలు చేసి నిరుపేద కుటుంబాలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ యువకులను ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో యువత ఇటువంటి కార్యక్రమాలు చేపడితే నిరుపేదలకు అండగా ఉండవచ్చని ఇలాంటి యువకులు దేశానికి ఆదర్శంగా సర్పంచ్ పేర్కొన్నారు. ఈనెల నిరుపేద గుత్తుల వెంకటలక్ష్మి కుటుంబానికి నిత్యవసర వస్తువులు, సామాగ్రిని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మథర్ యూత్ అధ్యక్షులు సతీష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# కుండలేశ్వరం లో ప్రత్యేక పూజలు

- ఘనంగా ముగిసిన శ్రీ పార్వతీ సమేత కుండలేశ్వర స్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్ల కల్యాణంలు
- బారి అన్నసమారాధన, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**కాట్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 1:**కాట్రేనికోన పవిత్ర పుణ్య క్షేత్రం కుండలేశ్వరం లో శ్రీ పార్వతి సమేత కుండలేశ్వర స్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్ల కల్యాణంలు అత్యంత భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా స్వామి వార్ల కల్యాణంలు ముగింపు పురస్కరించు కొని వేలాది మంది భక్తులు వేకువ జామునే స్తానిక వృద్ధగౌతమి నది లో పుణ్య స్నానాలు ఆచరించిన పిదప శ్రీ పార్వతి సమేత కుండలేశ్వర స్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్ల ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్తానిక ఎంపీటీసీ అక్కల శ్రీధర్, ప్రముఖ దంత వైద్యురాలు పావని దంపతులచే ప్రతి ఏడాది లాగే బారిఎత్తున అన్న సమారాధన నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నల్లా నరసింహ మూర్తి , కాశి మునిరాజ కుమారి , నడింపల్లి సూర్య నారాయణ రాజు ( సూరిబాబు ) , కాశి హనుమంత రావు , గంటి వెంకట సుధాకర్ ,అక్కల మందేశ్వర రావు , రంభాల రమేష్, ల గంగుమల్ల భాను , గంగుమల్ల పవన్ , నంద్యాల చంటి తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన దుర్గారావుకు జనసేన యువత ఆర్ధిక సాయం



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 1:**2026 జనవరి 16వ తేదీన సంక్రాంతి ప్రభల ఉత్సవం సందర్భంగా శ్రీ ఉమా తొండేశ్వర స్వామి వారి ప్రభలు ప్రభల తీర్థం నుండి తొండవరం గ్రామానికి తీసుకువచ్చే సమయంలో రెడ్డి దుర్గారావు కు ప్రమాదవశాస్తూ అతని కుడి చేయి వేళ్ళు నలిగిపోవడంతో చిటికెన వేలు తొలగించడం జరిగింది ఉంగరం వేలు కూడా పూర్తిగా నలిగిపోయింది ఈ ఈ ప్రమాదానికి అతనికి ఉన్న ఆర్థిక పరిస్థితులు గుర్తించి తొండవరం జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ ఆశయాలకు కట్టుబడి తొండవరం జనసేన యువత రూ. 30వేల రూపాయలు సమకూర్చి ఆ మొత్తాన్ని డాక్టర్ వెంపరాల శ్రీనివాస్ దీక్షితులు చేతుల మీదుగా ఈ మొత్తాన్ని బాదితుడు దుర్గారావుకు అందచేసారు.

## కామ్రేడ్ నేలపూడి వెంకట రెడ్డి 9వ వర్ధంతి



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 1:**వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు తండ్రి,సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కీ.శే కామ్రేడ్ నేలపూడి వెంకట రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా అంబాజీపేట లో ఆయన స్వగృహం వద్ద పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకునిగా నిరుపేదల పక్షాన నిలిచి అనేక పోరాటాలు నిర్వహించిన వెంకట్ రెడ్డి చిరస్మరణీయులని అంబాజీపేట ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు కొనియాడారు. కార్మిక కర్షక శ్రమజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నేత వెంకట్ రెడ్డి అని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళు లర్పించారు. వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు మైలే ఆనందరావు,గోసంగి సత్యనారాయణ, సిపిఐ నాయకులు నేలపూడి నాగభూషణం, స్థానిక జయంతి నగర్ సేవా సంఘం అధ్యక్షులు చింతా రాజేంద్రప్రసాద్, సాధనాల బాలకృష్ణ,ఇసుకపట్ల శ్రీనివాసరావు, నేలపూడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్,జనవరి 1:**అమలాపురం త్రిరత్న బుద్ధ విహార్ లో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరింది.

ఈ సమావేశం ఒక్క ముఖ్య ఉద్దేశ్యం... రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై, నియోజకవర్గాల సమీక్ష పై చర్చించారు. ముఖ్య అతిథిగా స్టేట్ కో ఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు పాల్గొన్నారు. అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు, రాష్ట్ర నాయకులు బత్తుల లక్ష్మణరావు, అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు, అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు అరెస్టుపై స్పందించిన



- జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ తోట నరసింహం

**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 1**

గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో కోర్పు దుర్గాప్రసాద్ మరియు మూర్తి ఆధ్వర్యంలో జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తోట నరసింహ సహకారంతో సంస్థాగత నిర్మాణం కోసం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు అబ్జర్వేజర్ సూర్యనారాయణ రాజు జగ్గంపేట వైఎస్ఆర్సిపి అబ్జర్వేజర్ కొప్పన శివ జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తోట నరసింహ తోటరాంజి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు అరెస్టుపై స్పందించిన తోట నరసింహం

అంబటి రాంబాబుని అరెస్ట్ చేయడం జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా ఖండిస్తున్నామని తెలియజేశారు

నమ్ముకున్న కార్యకర్తల కోసం పార్టీ కోసం కష్టపడే వ్యక్తిని అంబటి రాంబాబుని కొనియాడారు

అంబటి రాంబాబు పై తెలుగుదేశం సంబంధించిన దౌర్జన్యదారులు తెలుగు మహిళలు దాడి చేయడం గోరాతి ఘోరమని అన్నారు

తిరుపతి లడ్డు కల్తీ నెయ్యి పై సిట్ ఇచ్చిన నివేదిక పై పార్టీ ఆదేశాల మేరకు గుడికి వెళ్లి పూజలు చేయడానికి వెళ్లి పూజలు చేయించుకుని తిరిగి వస్తున్న వారిపై దాడి చేశారని అన్నారు

జగన్మోహన్ రెడ్డి దగ్గరుండి కల్తీ చేసినట్లుగా ఆరోపణ చేశారని జగ్గంపేట ఇన్చార్జ్ తోట నరసింహ ఎద్దేవా చేశారు

అంబటి రాంబాబు ఇంటి మీదకు వెళ్లి తెలుగుదేశం నాయకులు తెలుగు తమ్ముళ్లు తెలుగు మహిళలు దౌర్జన్యం చేశారన్నారు

అక్కడ పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారన్నారు

వైఎస్ఆర్సిపి నాయకులు పై కవింపు చర్యలు చేసి వాళ్ల రెచ్చగొట్టి వాళ్లనే కొట్టి మరల వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు

వైఎస్ఆర్సిపి కాపు నాయకులు దాడిశెట్టి రాజా మరియు జక్కంపూడి రాజా ఈ మీటింగ్ కి రావాల్సి ఉందని కానీ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సి.ఎం. చంద్రబాబు పై అనుచిత వాక్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**అంబాజీపేట, పెనన్ పవర్, జనవరి 1:**సభ్య సమాజం సిగ్గు పడేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాటలాడిన మాజీ మంత్రి, వైసిపి నాయకుడు అంబటి ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి. బహిరంగ క్షమాపణలు చెప్పాలి. అంబటి నీకు చంద్రబాబు ను విమర్శలు చేసే స్థాయి నీది కాదని టిడిపి నాయకులు మండిపడ్డారు. పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో అంబటి వాక్యలపై నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పై చేసిన వాక్యలు మహిళలు కూడా సిగ్గు పడేవిధముగా వుంది. నీకు ప్రజలు రాజకియంగా బుద్ధి చెబుతారు. నిన్ను భూస్థాపితం చేస్తారన్నారు. అంబటి క్షమాపణలు చెప్పేవరకు తెలుగుదేశం కార్యకర్తలు నిన్ను వదలమని హెచ్చరించారు.. వెంటనే అరెస్ట్ చేసి కఠినం గా శిక్షి ఇంచాలి అని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇంక నుండి అయిన నోరు అందుపోలో పెట్టుకుని మాటలాడు అంబటి తెలుగుదేశం కార్యకర్తలు మండిపడ్డారు. అంబాడి రాంబాబు దిష్టిబొమ్మ ను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, పి.గన్నవరం టిడిపి కోకన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు గూడాల ఫణి, రవణం రాము, అరిగెల బలరామమూర్తి, మద్దాల సుబ్బారావు, నాగాబత్తుల సుబ్బారావు, మట్టపర్తి రామకృష్ణ, దొమ్మేటి రామారావు, కొప్పనీడిసుబ్బారావు పెదపూడి శ్రీ నివాసరావు, చిక్కం ఏసు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలో టీడీపీ గ్రామ సభలు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం కూసంపూడి రామకృష్ణరాజు (బాబు)



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 1:**మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణరాజు (బాబు) ఆధ్వర్యంలో ఆదివారం పలు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకొని, వాటిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతనికి కృషి చేయాలని సూచించారు. తాడిపూడి, పులిదిండి, వెలిచేరు గ్రామాల్లో జరిగిన సభల్లో ముల్లపూడి భాస్కర రావు, కాయల జగన్నాథం, తోటకూర సుబ్బరాజు, చిటికెన సత్యనారాయణ, గూడెల్ల నాగేంద్ర గౌడతో పాటు గ్రామ సభ్యులు, కూటమి నాయకులు, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లి అగ్నిప్రమాద భాధిత కుటుంబానికి మురళీ కృష్ణంరాజు ఆర్ధిక చేయూత.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** ప్రత్తిపాడు మండలం వాకపల్లి గ్రామానికి చెందిన దాట్ల నూకయ్య,ముసలమ్మ కుటుంబానికి చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలతో నిరాశ్రయులయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, నిరుపేద కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు.భవిష్యత్తు రోజుల్లో వారు ఇల్లు నిర్మించుకుంటే ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ముదునూరి మురళీకృష్ణరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బర్ల గోవింద్,వైస్ సర్పంచ్ గుళ్ళ ఏడు కొండలు,బూత్ కమిటీ కన్వీనర్ అవ్వా ఆదినారాయణ,బొల్లం తాతారావు,కిల్లాడి శివ,ముడదా శ్రీను,వార్డ్ నెంబర్ గింజాల సత్తిబాబు,దాట్ల ప్రసాద్ గారు,దాట్ల తాతాజీ ,నెలపర్తి రమణ,ఇసరపు శ్రీను,గుళ్ళ సుధాకర్,పేర్ల దేవానందం,కోర్మా ముసలయ్య,గొర్ల దుర్గ ప్రసాద్,జువ్వల దొరబాబు,కోన బాబ్జి,దాడి పుత్రయ్య ,పెండ్యాల అబ్బ,నానిపల్లి నాని,మారెళ్ళ అప్పన బాబు గారు,జువ్వల రాజు ,వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసివై పత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్‌గా గొంప శివ కుమార్ యాదవ్ నియామకం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్‌గా గొంప శివ కుమార్ యాదవ్ ను పార్టీ అధిష్టానం నియమించింది. మండల పరిధిలోని లింగంపర్తి గ్రామానికి చెందిన గొంప శివకుమార్ యాదవ్ రెండవసారి ప్రతిపాడు నియోజకవర్గ బి సి వై పార్టీ కన్వీనర్ గా పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నియామక పత్రాన్ని ఆదివారం శివకు పంపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, యువతలో ఆయనకున్న ఆదరణను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ బాధ్యతను అప్పగించారని, ఈ నియామకం పట్ల గొంప శివ సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినేత రామచంద్రయాదవ్ ఆయన ధన్యవాదాలు తెలిపారు. పత్తిపాడు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గొప్ప శివకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.

# దేశ ప్రగతికి కేంద్ర బడ్జెట్ ఎంతగానో దోహదం.

* మండల బిజెపి అధ్యక్షుడు శరకం రాజబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి:1** దేశ ప్రగతికి కేంద్ర బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు, మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ పలువురు బిజెపి నాయకులు అన్నారు.

ఆదివారం పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతమైన బడ్జెట్ అని కిర్లంపూడి మండల బీజేపీ కార్యవర్గం ఆర్థికమంత్రిని అభినందిస్తూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ.గ్రామీణ రహదారులకు 501 కోట్లు, రహదారులు, వంతెనెలు పునర్నిర్మాణానికి 350 కోట్లు, అమరావతి అభివృద్ధికి 1125 కోట్లు,ఏపీలో ప్రకృతి వ్యవసాయనికి 155 కోట్లు, పట్టణ తాగు, మురికినీటి నిర్వహణకు 350 కోట్లు కేటాయించారనన్నారు, కొబ్బరి, జీడి, కోకో ఉత్పత్తి కోసం ప్రోత్సాహ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. 17 రకాల కేన్సర్ మందులు, షుగర్, బిపీ మందుల ధరలు తగ్గించారని ఆయన తెలిపారు.

కేంద్రం అద్భుతమైన బడ్జెట్ ఇచ్చిన సందర్భంగా కిర్లంపూడి బీజేపీ కార్యకర్తలు



స్వీట్లు పంచి హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గోనేడ ఎంపీటీసీ మెంబర్ , బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామకృష్ణ ,కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శి,ఐ వి వి సత్యనారాయణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన జ్యోతుల నవీన్





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 31:** జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 11: 50 నిమిషాలకు జిల్లా అధ్యక్షుడిగా రిజిస్టర్ లో సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రావులమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. వివిధ మతాలకు చెందిన గురువులు జ్యోతుల నవీన్ కు ఆశీస్సులు అందించారు. అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, తదితర ప్రజా ప్రతినిధులతో పాటు జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి వేలాది మోటార్ సైకిల్ తో ర్యాలీగా బయలుదేరి కాకినాడవెళ్లారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ రాజకీయ వారసుడిగా రంగప్రవేశం చేసినా, నవీన్ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారన్నారు. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌కు వెన్నుదన్నుగా నిలవడంలో ఆయన సిద్ధహస్తులన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ కార్యకర్తలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటం ఆయనకున్న అతిపెద్ద బలం అని అందుచేత ఈరోజు జగ్గంపేట నుండి కాకినాడ వరకు జన సునామీ తలపించిందని వారు పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం పనిచేసే నాయకులని కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీ సమర్ధవంతంగా నడిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశీస్సులతో రెండోసారి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమితులై అంగరంగ వైభవంగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యత స్వీకరిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామి సన్నిధిలో జడ్జి నాయక్




**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 01;**ఆలమూరులో వేంచేసి ఉన్న నవ జనార్ధన స్వామి కళ్యాణ్ ఉత్సవాలలో భాగంగా రామచంద్రపురం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, ఆలమూరు కోర్టు ఇన్చార్జి జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ ఆదివారం స్వామివారి సన్నిధికి విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు ఆధ్వర్యంలో న్యాయమూర్తికి వేద ఆశీర్వచనాలతో స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాజు, ప్రముఖ న్యాయవాది అంగర సత్యనారాయణ ఆచార్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## "ఆదిత్య అసిస్టెంట్. ప్రొఫెసర్ పి. అనంత స్రవంతి కి డాక్టర్ ఆఫ్ ఫీలాసఫీ"



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 1,**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న పి. అనంత స్రవంతి కి "ఆంధ్రప్రదేశ్ విజయవాడ లో గల కే ఎల్ యూనివర్సిటీ" నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు . ఆంధ్రప్రదేశ్ విజయవాడ లో గల కే ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. యమ్ . సుమన్ ప్రొఫెసర్ & డైరెక్టర్ (ఆర్ & ఈ ) నేతృత్వంలో పి. అనంత స్రవంతి సమర్పించిన " మల్టీ క్లాస్ బ్రెయిన్ ట్యూమర్ క్లాసిఫికేషన్ ఏ డీప్ లెర్నింగ్ & మల్టీ ఫీచర్ ఫ్యూషన్ అప్రోచ్ " సిద్ధాంతానికి గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. పి. అనంత స్రవంతి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్. శేషా రెడ్డి, వైస్ చైర్మన్ డా.ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్. డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఎం. బి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్ ఆదిరెడ్డి , డీన్. డా. పి. ఎస్.వి. వి.ఎస్.ఆర్. కుమార్, డా. వై.కె.ఎస్. సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలియజేశారు.

## మాజీ ఎంపీపీ గుత్తుల మృతికి ఘన నివాళి.



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 01;**జనవరి 29న మండలంలోని సంధిపూడికి చెందిన మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నేత గుత్తుల శ్రీను అకాల మరణం పొందారు. దీంతో ఆదివారం మండలానికి చెందిన బీసీ, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీను సామాన్య కార్యకర్త నుంచి ఎంపీపీ స్థాయికి ఎదిగి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన క్రమశిక్షణ గల నాయకుడని కొనియాడారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తమకు, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎప్పుడూ వర్గ భేదాలు చూడకుండా అందరికీ సమ న్యాయం చేసిన నాయకుడని చెప్పారు. ముఖ్యంగా బీసీ వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. పేదల కోసం, బడుగు వర్గాల కోసం పోరాడిన నిజమైన ప్రజా నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వికలాంగుల సంఘ చైర్మన్ మామిడిశెట్టి రామారావు, ఏఎంసి డైరెక్టర్ కాలా ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, ఎస్ ఏ ఎఫ్ టీం సభ్యులు గెద్దాడ శ్రీను,గుత్తుల విశ్వేశ్వరరావు,అనసూరి గోవిందు, కూడిపూడి కొండ, లంక వినయ్,నెల్లి చిన్న, ముప్పిరి వెర్రియ్య, గుబ్బల గోపి, అంగర యేసు, వాసా కాశీ, శ్రీకృష్ణ, ఇళ్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతే సేవా కార్యక్రమం నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 1:**కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్.నాయుడు తెలిపారు.ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈసారి 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా విడిపోయి కళాశాల పరిసర ప్రాంతాలు,సమీపంలోని పబ్లిక్ పార్కును శుభ్రపరిచారు.ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్తను సేకరించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ, కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందకరమని,ప్రతి ఆదివారం సేవకు కొంత సమయం కేటాయించడం అభినందనీయమని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గించాలని సూచించారు.స్వచ్ఛ భారత్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీరామ నగర్ కాలనీ యువకుల గ్రామ సేవ కాజులూరు శ్మశానవాటిక శుభ్రం




**కాజులూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 1:**శ్రీరామ నగర్ కాలనీ యువకులు సేవాభావంతో ముందుకు వచ్చి కాజులూరు గ్రామంలోని శ్మశానవాటికను శుభ్రపరిచారు. గత నెలలో ఒకరి అంత్యక్రియల సందర్భంగా అక్కడి పరిసరాల్లో ఉన్న అపరిశుభ్రతను గమనించిన యువకులు, గ్రామ ప్రజల సహకారంతో స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న యువకులు ఈరోజు సెలవు కావడంతో సమయాన్ని గ్రామ సేవకు వినియోగించారు. శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ గ్లాసులు, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని శ్రీరామ నగర్ కాలనీ ప్రజలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి తలాటం రామనాగు తన సొంత ట్రాక్టర్‌తో సహకరించగా, నామ శ్రీనివాస్, పసలపూడి లోవరాజు, ఆకుల సత్తిబాబు, యాళ్ల నాగేశ్వరరావు, ఆయినం వీరబాబు, స్వామి, కల్లూరి శ్రీనివాస్, యాళ్ల నరసింహమూర్తి, సలాది వీరబాబు తదితరులు మరియు శ్రీరామ నగర్ కాలనీ యువకులు పాల్గొన్నారు.


## విజయవంతంగా ముగిసిన కార్యక్రమం

**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 1:**గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ లోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఏ.ఐ.ఎం.ఎల్. విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఐఓటి పరిసర వ్యవస్థ: డివైసులు, కనెక్టివిటీ, ప్లాట్‌ఫారాలు మరియు అనువర్తనాలు పై శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

ఈ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఐఓటి నిర్వచనం, వాస్తవికృతి, డొమైన్ అనువర్తనాలు, ఐఓటి సిస్టమ్ భాగాలు, మైక్రోకంట్రోలర్, అర్డినో, రాస్ప్బెర్రీ పై, కార్యాత్మక వివరణ, ఐఓటి కమ్యూనికేషన్ ప్రోటోకాల్‌లు, వైర్‌లెస్ మరియు వైర్డ్ కమ్యూనికేషన్, ఎం క్యూ టి టి పరిచయం, తింగ్‌స్పీక్ పరిచయం, అజ్యూర్, ఏపిఐ చానల్స్, ఐఓటి భద్రత అంశాలు, ముప్పులు మరియు నమూనా మినీ ప్రాజెక్టులు వంటి విషయాలను సూత్రముగా అర్థం చేసుకోవడంతోపాటు ప్రాక్టికల్ డెమోలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందారు.

డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి గారు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన పెరిగిందని తెలిపారు.

ముగింపు కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాసరెడ్డి, డా. ఎం. బి. శ్రీనివాస్, డా. ఎస్. రమాశ్రీ, డా. ఏ. రమేష్ డా. జి. సురేష్, డా. ఎం. వెంకటేష్, డా. ఐ. వీరాంజనేయులు, డాక్టర్




ఎన్. రాజేష్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

